SRI TV
శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
శనివారం, 02 జూలై 2022

ప్రాణదాతలకు వందనాలు

శతఘ్ని న్యూస్: "వైద్యో నారాయణో హరిః" అనే పుణ్యాక్షరాలు ఎంత నిజమో కరోనా పరిస్థితుల అనంతరం ప్రతి ఒక్కరికీ మరింత అవగతమవుతోందని జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మన భారతదేశంలో కరోనా ఎంత విలయతాండవం చేసిందో ఈ తరం గానీ, వచ్చే తరంగానీ ఎన్నటికీ మరిచిపోదు. జన జీవితాలను అతలాకుతలం చేసి విధ్వంసం సృష్టించింది. అటువంటి భయంకర పరిస్థితుల్లో కూడా తమ ప్రాణాలను లక్ష్య పెట్టకుండా వైద్యసేవలు అందించిన వారు మన డాక్టర్లు, వైద్య సిబ్బంది. అటువంటి ప్రాణదాతలను మనం గౌరవించుకునే ప్రత్యేకమైన రోజు జూలై 1 "డాక్టర్స్ డే". భారత వైద్య రంగానికి ఎనలేని సేవలు అందించిన ప్రఖ్యాత భౌతిక వైద్యుడు స్వర్గీయ డాక్టర్ బిధన్ చంద్ర రాయ్ స్మృత్యర్థం మన భారతదేశంలో జూలై 1 నాడు డాక్టర్స్ డేను జరుపుకుంటున్న సంగతి మనకు తెలిసిందే. తల్లిదండ్రులు జన్మనిస్తే వైద్యులు పునర్జన్మనిస్తారు. అటువంటి ప్రాణదాతలను గౌరవించుకోవడం మన కర్తవ్యం. కరోనా కాలంలో వైద్య సేవలు అందిస్తూ ఎందరో డాక్టర్లు, వైద్య సిబ్బంది మృత్యువాత పడ్డారు. అటువంటి త్యాగధనులందరికీ ఈ సందర్భంగా నివాళులు అర్పిస్తున్నాను. ప్రస్తుత, వర్తమాన కాలంలో మన భారతీయ వైద్యులు అంతర్జాతీయ ప్రమాణాలతో వైద్యం అందిస్తున్న తీరు మనందరికీ గర్వకారణం. ఈ డాక్టర్స్ డేను పురస్కరించుకొని వైద్యులందరికీ నా పక్షానా, జనసేన శ్రేణుల పక్షానా గౌరవపూర్వక శుభాకాంక్షలు తెలుపుతున్నానని జనసేనాని పేర్కొన్నారు.

పెనుకొండలో 63 ఎకరాలు నిజంగా కియాకే కేటాయించారా?

*కియా సైంటిఫిక్ ప్రాసెసింగ్ యూనిట్ పేరిట ఇచ్చిన భూమిపై గోప్యత ఎందుకు?
*పారదర్శకత లేని పాలనవల్లే రాష్ట్రానికి పరిశ్రమలు రావడం లేదు
*రాష్ట్రంలో ఈజ్ ఆఫ్ డూయింగ్ ఎక్కడ ఉంది?
*వైసీపీ అధికారంలోకి వచ్చాక యువతకు ఉన్న ఉపాధి కాస్తా దూరమైంది
*జులై 15 నుంచి మరోసారి జనసేన ఫర్ ఏపీ రోడ్స్ క్యాంపెయిన్
*సామాన్యుడి సమస్యలు చెప్పుకునేందుకే జనవాణి – జనసేన భరోసా
*రాష్ట్ర ప్రజానీకానికి నిర్భయంగా సమస్యలు చెప్పుకొనే అవకాశం
*శ్రీ పవన్ కళ్యాణ్ స్వయంగా ప్రజా సమస్యలపై అర్జీలు స్వీకరిస్తారు
*విజయవాడలో మీడియా సమావేశంలో జనసేన పీఏసీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్

శతఘ్ని న్యూస్: రాష్ట్రంలో అద్భుత పాలన ఉంటే పరిశ్రమలు క్యూకట్టి ఉండేవని, వైసీపీ అధికారంలోకి వచ్చిన తరవాత యువతకు ఉన్న ఉపాధి వనరులు కూడా దూరమయ్యాయని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు స్పష్టం చేశారు. వైసీపీ పాలనలో పారదర్శకత లేకపోవడం వల్లే రాష్ట్రంలో ఎవరూ పెట్టుబడులు పెట్టడం లేదన్నారు. ఇటీవలి కేబినెట్ సమావేశంలో కియా పేరిట ఏపీఐఐసీ నుంచి కేటాయించిన 63 ఎకరాల స్థలం ఎవరికిచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. కియా సైంటిఫిక్ ప్రాసెస్ యూనిట్ కోసం ఇచ్చినట్లు రాసి ఆ తీర్మానాన్ని ఆమోదించిన అంశాన్ని గోప్యంగా ఎందుకు ఉంచారన్నారు. ఈ సైంటిఫిక్ ప్రాసెస్ యూనిట్... కియా మోటర్స్ రెండూ ఒక్కటేనా అని నిలదీశారు. ఆటోమోటివ్ అయిన కియాకి సైంటిఫిక్ ప్రాసెస్ యూనిట్ కీ ఉన్న సంబంధం ఏమిటో చెప్పాలన్నారు. ఆ యూనిట్ ఎక్కడి నుంచి వచ్చిందో అర్థం కావడం లేదని తెలిపారు. శ్రీ నాదెండ్ల మనోహర్ గారు శుక్రవారం సాయంత్రం విజయవాడలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రజల సమస్యలు తెలుసుకుని వారిలో భరోసా నింపేందుకు ఆదివారం జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి జనవాణి – జనసేన భరోసా కార్యక్రమ వివరాలను తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ నాదెండ్ల మనోహర్ గారు మాట్లాడుతూ "ఈజ్ ఆఫ్ డూయింగ్ లో భారత దేశంలో ఉన్నత స్థాయికి చేరామని చేసిన ప్రకటనలు పేపర్లలో చూశాం. ఈజ్ ఆఫ్ డూయింగ్ అవార్డు ఎలా వచ్చింది. ఈ ప్రభుత్వం వచ్చాక ఎవరికైనా కొత్తగా ఉపాధి కల్పించారా? మీ పాలనలో ఉన్న ఉపాధి అవకాశాలే పోయాయి. మీరు అద్భుతమైన పాలన అందిస్తుంటే పారిశ్రామికవేత్తలు క్యూ కట్టేవారు. లక్షలాది మందికి ఉపాధి దక్కేది. గత ప్రభుత్వం 2017-18 సంవత్సరంలో 300కు పైగా సంస్కరణలు తీసుకురావడం ద్వారా దేశంలో మొదటి స్థాయికి రాష్ట్రం వెళ్లింది. ఈ ప్రభుత్వం వచ్చాక 187 సంస్కరణలు తెచ్చారు. ఈ ప్రభుత్వం వచ్చాక ఒక్క పారిశ్రామికవేత్తా ముందడుగు వేసే పరిస్థితి లేదు. మొన్నటి కేబినెట్ భేటీలో కియా మోటర్స్ పేరిట ఏపీఐఐసీ నుంచి 63 ఎకరాల స్థలం ఇచ్చారు. మీ పాలనలో పారదర్శకత లేకపోవడం వల్ల ఇలాంటి కేటాయింపులను అనుమానించాల్సి వస్తోంది. రాష్ట్రంలో ఎవ్వరూ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావడం లేదు.

కొనసాగింపు 2వ పేజీలో...

శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

శనివారం, 02 జూలై 2022

*రోడ్ల బాగు కోసం వచ్చిన ఎన్.డి.బి. నిధులు ఎటుపోయాయి?

ముఖ్యమంత్రి జులై 15వ తేదీ లోపు రహదారులు పూర్తి చేయమని అధికారులను ఆదేశించారు. ఆ రోడ్లు ఫోటోలు చూపించమని ఆయన చెప్పారు. ముఖ్యమంత్రి గారి ఛాలెంజ్ ని మేము స్వీకరిస్తున్నాం. కచ్చితంగా రోడ్ల దుస్థితిని చూపిస్తాం. జనసేన పార్టీ గతంలో రహదారుల మీద అద్భుతమైన క్యాంపెయినింగ్ నిర్వహించింది. అదే విధంగా మరోసారి – ముఖ్యమంత్రి గారు చెప్పిన తేదీ నుంచి జనసేన ఫర్ ఏపీ రోడ్స్ క్యాంపెయినింగ్ చేపట్టబోతున్నాం. సామాజిక మాధ్యమాల ద్వారా రోడ్ల పరిస్థితిని వివరిస్తాం. ముఖ్యమంత్రికి ట్యాగ్ చేస్తాం. రాష్ట్రంలో రోడ్ల బాగు కోసం వచ్చిన ఎన్.డి.బి. నిధులను ఎటు మళ్లించారో సమాధానం చెప్పాలి. అమరావతి నిర్మాణం చేపట్టలేనప్పుడు ఆ భూములను అమ్ముకునే హక్కు శ్రీ జగన్ రెడ్డికి ఎక్కడిది? అమరావతి రైతులకు శ్రీ జగన్ రెడ్డి చేసిన మోసం రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ తెలుసు. కౌలు రైతు భరోసా యాత్ర చేపడితే కౌలు రైతులు ఎవ్వరూ ఆత్మహత్య చేసుకోలేదని ముఖ్యమంత్రి చెబుతున్నారు. శ్రీ జగన్ రెడ్డి సొంత అమ్మమ్మ గారి ఊరిలో కౌలు రైతు ఆత్మహత్య చేసుకుంటే రూ. లక్ష ఆర్థిక సాయం చేశాం. తర్వాత ప్రభుత్వం కూడా రూ. లక్ష ఇచ్చింది. అలాంటిది కౌలు రైతులు ఆత్మహత్య చేసుకోలేదు అని ఎలా చెబుతారు. ఈ ముఖ్యమంత్రికి పాలనాదక్షత లేదు. ప్రభుత్వానికి నిజాయితీ లేదు.

*ప్రభుత్వంలో చలనం రప్పించేందుకే...

ప్రజల సమస్యలు ప్రత్యక్షంగా తెలుసుకుని వారిలో భరోసా నింపేందుకే జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు జనవాణి – జనసేన భరోసా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. శ్రీ పవన్ కళ్యాణ్ గారి దృష్టికి సమస్యలు తీసుకువెళ్తే పరిష్కారం లభిస్తుందన్న నమ్మకం ప్రజల్లో ఉంది. ప్రజల తరఫున ఆయన గళం విప్పితే ప్రభుత్వంలో చలనం వస్తుందన్న ఆశతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నాం. ముఖ్యమంత్రి ఎప్పుడూ ప్రజలను కలుసుకొని వారి సమస్యలు వినరు. గడప గడపకు అని వెళ్తున్న మంత్రులు, ఎమ్మెల్యేలు పోలీసు బందోబస్తుతో తిరుగుతూ ప్రజలు చెప్పే సమస్యలు వినరు... చెబితే బెదిరిస్తారు. రాష్ట్రంలో స్పందన కార్యక్రమం తూతూమంత్రంగా నడుస్తోంది. ప్రజలు సమస్యలు చెప్పుకొనేందుకు సరైన వేదిక లేదు. అందుకే జనసేన పార్టీ జనవాణి కార్యక్రమం మొదలు పెట్టింది. పార్టీ దృష్టికి వచ్చి ప్రతి సమస్యను సంబంధిత శాఖకు, ఆ శాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి ఆ సమస్యపై బాధితుల పక్షాన జనసేన మాట్లాడుతుంది. ఈ ప్రక్రియను చేపట్టేందుకు విశ్రాంత ఐఏఎస్ అధికారి శ్రీ వరప్రసాద్ నేతృత్వంలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేశాం. శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఈ నెల 3, 10 తేదీల్లో విజయవాడలోని శ్రీ మాకినేని బసవపున్నయ్య భవన్ లో జనవాణి జనసేన భరోసా కార్యక్రమాన్ని చేపడతారు. ఈ కార్యక్రమం ద్వారా శ్రీ పవన్ కళ్యాణ్ గారు ప్రజల నుంచి, వివిధ సంఘాల నుంచి సమస్యల మీద అర్జీలు స్వీకరిస్తారు. రాష్ట్ర ప్రజానీకం నిర్భయంగా సమస్యలు తెలుపుకొనే అవకాశం జనసేన పార్టీ కల్పిస్తోంది. కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాల నుంచి వచ్చే ప్రజలకు సమస్యలు చెప్పుకునే అవకాశం కల్పిస్తున్నాం.

*రాజధానిలో ఉంటూ అమరావతి ప్రజలకే సమయం ఇవ్వలేదు

రాష్ట్ర ప్రజానీకం కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు జనవాణి – జనసేన భరోసా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. రాష్ట్రంలో అడుగడుగునా సమస్యలు ఉన్నాయి. ప్రభుత్వం నుంచి సమస్యల పరిష్కారంపై స్పందన కరువయ్యింది. గతంలో ముఖ్యమంత్రులుగా పని చేసిన వారు కనీసం ఉదయం గంట పాటు ప్రజల్ని కలసి ప్రజా సమస్యలు వినేవారు. శ్రీ జగన్ రెడ్డి మాత్రం తాడేపల్లి ప్యాలెస్ కి పరిమితమవుతున్నారు. ఎవర్నీ కలసింది లేదు. కనీసం జిల్లాల పర్యటనలో సైతం ప్రజల గోడు పట్టడం లేదు. శ్రీ పవన్ కళ్యాణ్ గారు అనేక ప్రాంతాలలో పర్యటించినప్పుడు వివిధ వర్గాల ప్రజలు ఆయన్ని కలసి తమ సమస్యలు విన్నవించుకున్నారు. ఉద్యోగులు, మున్సిపల్ కార్మికులు, రైతులు, రైతు కూలీలు, భవన నిర్మాణ కార్మికులు ఇలా ఎంతో మంది తమ ఇబ్బందులు చెప్పుకున్నారు. ఏ ఒక్కరికీ శ్రీ జగన్ రెడ్డి ఏనాడు సమయం కేటాయించలేదు. కనీసం తాను ఉంటున్న అమరావతి ప్రాంతంలో రైతుల బాధలు కూడా ముఖ్యమంత్రికి పట్టలేదు. వారికి పట్టుమని పది నిమిషాల సమయం కేటాయించింది లేదు. విజయవాడలో జనవాణి కార్యక్రమం కోసం మూడు పెద్ద ఆడిటోరియంలు చూశాం. వాటిని జనసేన పార్టీకి ఇవ్వడానికి వారు నిరాకరించారు. ప్రభుత్వం నుంచి, అధికార పార్టీ నుంచి ఒత్తిళ్ళని వెనక్కి తగ్గారు" అన్నారు. ఈ సమావేశంలో పార్టీ నేతలు శ్రీ పోతిన వెంకట మహేష్, శ్రీ బండ్రెడ్డి రామకృష్ణ, శ్రీ షేక్ రియాజ్, శ్రీ అమ్మిశెట్టి వాసు, శ్రీ సయ్యద్ జిలానీ, శ్రీమతి రావి సౌజన్య, శ్రీమతి పోతిరెడ్డి అనిత, శ్రీ బొలిశెట్టి వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

★ ఏర్పాట్ల పరిశీలన

ఆదివారం శ్రీ పవన్ కళ్యాణ్ గారి జనవాణి కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను శ్రీ నాదెండ్ల మనోహర్ గారు పరిశీలించారు. కార్యక్రమ నిర్వహణ అంశంపై పార్టీ నేతలకు సూచనలు ఇచ్చారు. విజయవాడ నగర, కృష్ణా జిల్లా నాయకులతోపాటు పార్టీ ప్రోగ్రామ్స్ కమిటీ చైర్మన్ శ్రీ కళ్యాణం శివ శ్రీనివాస్, విశ్రాంత ఐఏఎస్ అధికారి శ్రీ డి.వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ శిక్షణా తరగతుల ఏర్పాట్లను పర్యవేక్షించిన శ్రీ నాగబాబు

శతఘ్ని న్యూస్: జూలై 2న మంగళగిరి జనసేన పార్టీ కార్యాలయంలో జరగనున్న "జనసేన క్రియాశీలక వీరమహిళల రాజకీయ శిక్షణా తరగతులు" ఏర్పాట్లను జనసేన పార్టీ పీ.ఏ.సీ. సభ్యులు శ్రీ కొణిదెల నాగబాబు గారు శుక్రవారం పర్యవేక్షించారు. కృష్ణా, గుంటూరు జిల్లాల వీర మహిళలకు ప్రత్యేకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు ప్రారంభించి ప్రసంగించనున్నారు. వీర మహిళలకు రాజకీయ వ్యవహారాల్లో గౌరవ ప్రదమైన స్థానం అందించాలని ఆకాంక్షించే పవన్ కళ్యాణ్ గారు వీరమహిళలతో ప్రారంభిస్తున్న రాజకీయ శిక్షణా తరగతులను వినియోగించుకొని విజయవంతం చేయాలని వీర మహిళలకు నాగబాబు గారు పిలుపునిచ్చారు.

శ్రీ వెంకయ్య నాయుడుకి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు



శతఘ్ని న్యూస్: గౌరవనీయ ఉప రాష్ట్రపతి శ్రీ ముప్పవరపు వెంకయ్య నాయుడు గారికి జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ ఒక ప్రకటనలో హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. విలక్షణమైన వ్యక్తిత్వంతో కూడిన మానవతావాది శ్రీ వెంకయ్య నాయుడు గారు. విద్యార్థన దశలోనే నాయకత్వపు పటిమను ప్రోది చేసుకున్న ఆయన అంచెలంచలుగా రాజకీయ ఆరోహణం గావించి ఎందరికో మార్గదర్శిగా నిలిచారు. రాజకీయ పదవులు చేపట్టినా.. రాజ్యాంగ పదవులు చేపట్టినా ఆ పదవుల గౌరవాన్ని ఇనుమడింప చేశారు. ముఖ్యంగా ఆయన ప్రసంగాలు వాడిగా వేడిగా కాస్తంత చమత్కారాలతో ఆలోచింపచేసేవిగా ఉంటాయి. ఆయన గళం ఎంత గొప్పదో ఆయన కలం కూడా అంతే బలమైనది. ఆయన రాసే వ్యాసాలు విజ్ఞానాన్ని, విలక్షతను పెంపొందింప చేస్తాయి. రాజ్యసభ చైర్మన్ గా సభను నడుపుతున్నప్పుడు ఆయన చూపే నేర్పు, ఓర్పు రాబోయే తరం నాయకులకు ఆదర్శనీయం. శ్రీ నాయుడు గారి నడవడిలో తెలుగుదనం, ఆయన మాటలలో చురుకుదనం, లాలిత్యం ముఖ్యంగా అమ్మ భాషైన తెలుగుపై అవాజ్యమైన అనురాగం నన్నెంతో ఆకట్టుకుంటుంది. పదహారణాల ఈ తెలుగు బిడ్డ మరిన్ని పుట్టిన రోజులు జరుపుకోవాలని, ఆయనకు ఆ భగవంతుడు ఆనందకరమైన సంపూర్ణ ఆయుష్షు ప్రసాదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని జనసేనాని పేర్కొన్నారు.

జనసేన తీర్థం పుచ్చుకున్న గాదరాడ ఎంపీటీసీ

శతఘ్ని న్యూస్: తూర్పుగోదావరి జిల్లా, రాజానగరం నియోజకవర్గం గాదరాడ గ్రామానికి చెందిన ఎంపీటీసీ శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి బలరామకృష్ణ దంపతులు మరియు వారి అనుచరులు వైస్సార్సీపీ పార్టీకి రాజీనామా చేసి తూర్పుగోదావరి జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు కందుల దుర్గేష్ సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో రాజానగరం ఇంచార్జ్ మేడా గురుదత్ ప్రసాద్, అనపర్తి నియోజకవర్గ ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాసరావు ఇతర జనసేన నాయకులు మరియు జనసైనికులు పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
శనివారం, 02 జూలై 2022





శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శనివారం, 02 జూలై 2022

దాడిచేసిన వైఎస్సార్సీపి నాయకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసిన జనసేన

శతఘ్ని న్యూస్: ఎచ్చెర్ల నియోజకవర్గం, జి.సిగడాం మండలం నిద్దాం పంచాయతీ కి చెందిన ప్రభుత్వ భూమిని వైఎస్సార్సీపి నాయకులు జెసిబిలతో నున్నగా ఆక్రమించుకుంటే జనసేన పార్టీ తరుపున గెలిచిన ఆ పంచాయతీ సర్పంచ్ మీసాల రవికుమార్ ప్రశ్నించినందుకు, సర్పంచ్ మీద, కార్యకర్తల మీద వైఎస్సార్సీపి నాయకులు దాడి చెయ్యడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న జిల్లా జనసేన పార్టీ నాయకులు గేదెల చైతన్య, ఎచ్చెర్ల నియోజకవర్గ నాయకుడు డా. విశ్వక్షేణ్, అర్జున్ భూపతి, రాజాం నాయకులు ఎన్ని రాజు ఆ మండల పోలీసు స్టేషనుకు వెళ్లి ఎస్సైతో మాట్లాడి వారిపై పై తగిన చర్యలు తీసుకోవాలి అంటూ డిమాండ్ చేయడం జరిగింది. అలాగే అక్కడ పని చేస్తున్న జెసిబిని సిజ్ చేయ్యాలి అంటూ ఎస్సైకి ఆ పంచాయతీ సర్పంచ్ మీసాల రవికుమార్ చెప్పడం జరిగింది. ఎస్సై శుక్రవారం ఉదయం 10 గంటలకు జెసిబిని స్టేషన్ కి తీసుకొస్తామని మాట ఇవ్వడం జరిగింది. జనసేన నాయకులు మాట్లాడుతూ ఉదయం 10 గంటల సమయానికి జెసిబి స్టేషన్ కి తీసుకురాకపోతే స్టేషన్ దగ్గర ధర్నా చేస్తామని గట్టిగా ఎస్సైకి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆ పంచాయతీ జనసేన పార్టీ ఎంపిటిసి అభ్యర్థి బాలి తెప్పలనాయుడు, జి.సిగడాం యువనాయకులు తాలబత్తుల పైడిరాజు, ఉదయ్, గురుప్రసాద్, రామకృష్ణ, కాకర్ల బాబాజీ అలాగే ఆ పంచాయతీ ప్రజలు పాల్గొన్నారు.

చిరుపవన్ సేవాసమితి ఆద్వర్యంలో ఆక్సిజన్ సిలిండర్

శతఘ్ని న్యూస్: రాజోలు, జనసేనపార్టీ చిరుపవన్ సేవాసమితి ఆద్వర్యంలో శివకోడు గ్రామానికి చెందిన నాగబత్తుల బేబి అనారోగ్యంతో బాధపడుతున్న ఆమెకు ఆక్సిజన్ పల్స్ తగ్గటంతో ఆక్సిజన్ అత్యవసరం కాగా ఆమెకు ఆక్సిజన్ సిలిండర్ ఇవ్వడం జరిగింది.

కౌసల్యకు అండగా జనసేన – ఫీజుల భారం జనసేనదే

ఇరవై రెండు వేలు ఆర్థిక ప్రోత్సాహం

పేదల పక్షపాతి పవన్ కళ్యాణ్

త్వరలో ప్రజాసమస్యలపై పగడ్బంధీ పోరాటం

జనసేన ఇంచార్జి డా. యుగంధర్ పొన్న

శతఘ్ని న్యూస్: గంగాధర నెల్లూరు, ఎస్ ఆర్ పురం మండలం, చిన్న తయ్యూరు గ్రామంలో అంజలి భాస్కర్ కుమార్తె కౌసల్యకు గంగాధర నెల్లూరు నియోజకవర్గం జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఇంచార్జి డా యుగంధర్ పొన్న ఇరవై రెండు వేల రూపాయలు ఇచ్చారు. కౌసల్య ఎస్ ఆర్ ఎస్. ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాల నందు ఎంఎస్సీ మ్యాథమెటిక్స్ చదువుతూ నాలుగవ సెమిస్టర్ ఎగ్జామ్ రాయక, కాలేజీ ఫీజులు కట్టలేని పరిస్థితిలో, జనసేన అండగా నిలబడి, తాను ఎక్కడ కూడా చదువులో వైఫల్యం చెంది కూడదని ఉద్దేశంతో, ఆదుకోవడం జరిగిందని ఈ సందర్భంగా తెలిపారు. తన కాళ్లమీద తాను నిలబడే వరకు జనసేన పార్టీ వారి కుటుంబానికి అండదండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. వైసిపి ప్రభుత్వంలో స్కాలర్షిప్పులు లేక ఉన్నత చదువులు చదువుతున్న విద్యార్థులకు ఇబ్బంది కలుగుతోందన్నారు. కార్పొరేషన్ లేక షెడ్యూల్డ్ కులాల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. 75 సంవత్సరాల కాలంలో లక్షాధికారులు కావాల్సిన షెడ్యూల్డ్ కులస్తులు ఇంకా అణగదొక్కబడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. జనసేన పార్టీ సేవకే కానీ సంపాదన కాదని తెలిపారు. పేదల పక్షపాతి పవన్ కళ్యాణ్ మాత్రమేనని తెలియజేసారు. త్వరలో ప్రజా సమస్యలపై పగడ్బందీ పోరాటం మండలాల వారీగా జరుగుతుందని తెలియజేశారు. ప్రతి మండలంలో పవన్ కళ్యాణ్ పర్యటన ఉంటుందని తెలిపారు. ప్రస్తుతం పవన్ కళ్యాణ్ భవిష్యత్తు ప్రణాళిక లో భాగంగా జనవాణి ఏర్పాటు చేశారని, ఈ కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ పురం మండల అధ్యక్షులు చిరంజీవి, ఉపాధ్యక్షులు చార్లెస్, ప్రధాన కార్యదర్శి బాలరాజు, మండల ఐటీ కో ఆర్డినేటర్ మురుగేశన్, కార్వేటినగరం మండల అధ్యక్షులు శోభన్ బాబు, ప్రధాన కార్యదర్శులు వెంకటేష్, నరసింహులు, జనసైనికులు పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
శనివారం, 02 జూలై 2022



గిరిసేన – జనసేన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన మత్స పుండరీకం

★గిరిజన గ్రామాల్లో పర్యటించిన మత్స పుండరీకం
★కుంబిడి గ్రామంలో గిరిసేన – జనసేన కార్యక్రమానికి శ్రీకారం

శతఘ్ని న్యూస్: పార్వతీపురం మన్యం జిల్లా, పాలకొండ నియోజకవర్గం, వీరఘట్టం మండలం, కుంబిడి గ్రామంలో శుక్రవారం వాలంటీర్ మత్స పుండరీకం గిరిసేన – జనసేన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో భాగంగా.. గిరిజన ప్రజలను కలిసిన మత్స పుండరీకం మాట్లాడుతూ.. జనసేన– జనవాణి, రైతు భరోసా యాత్ర, జనసేన పార్టీ మేనిఫెస్టో, క్రియాశీలక సభ్యత్వం గురించి మహిళకు, యువతకు, పెద్దలకు, వివరించారు. గిరిసేన – జనసేన కార్యక్రమంలో ద్వారా ప్రజల దగ్గరకు వెళ్ళి గ్రామంలోని ప్రధాన సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ చేపట్టిన జనసేన – జనవాణి ద్వారా సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెల్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తామని తెలిపారు. మీ గ్రామ పంచాయతీ నుండి పవన్ కళ్యాణ్ గారికి సమస్యలతో కూడిన వినతిపత్రం ఇచ్చేందుకు ఒకరురావలని మత్స పుండరీకం కోరారు. కుంబిడి గ్రామ ప్రజలకు జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ చేపట్టిన రైతు భరోసా యాత్ర గురించి వివరిస్తూ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 3000 మంది కౌలు రైతులు చనిపోయారని.. వారి కుటుంబాలను నేరుగా పరామర్శించి.. ఒక్కో కుటుంబానికి లక్ష రూపాయలు అందిస్తున్నారని. ఇప్పటికి నాలుగు జిల్లాలో పూర్తి చేసారని తెలియజేసి.. ఇటువంటి నాయకుడిని ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాల్సిన అవసరం ఉందని మత్స పుండరీకం కోరారు. జనసేన పార్టీ చేపట్టిన సేవా కార్యక్రమాల గురించి వివరించి.. ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే వృద్ధులతో మాట్లాడుతూ.. సామాన్య ప్రజలకు న్యాయం జరగాలంటే.. పవన్ కళ్యాణ్ గారు ముఖ్యమంత్రి కావాలని అన్నారు.

ఈ సందర్భంగా కుంబిడి గ్రామ ప్రజలు మాట్లాడుతూ.. గిరిసేన – జనసేన కార్యక్రమం ద్వారా కొండల్లో జీవిస్తున్న మాకు, మా ఊరి సమస్యలగురించి తెలుసుకోడానికి వచ్చిన ఏకైక పార్టీ జనసేన పార్టీ అని మత్స పుండరీకంతో అన్నారు. గ్రామ ప్రజలలో జనసేన పార్టీ పట్ల అపూర్వమైన ఆదరణ ఉందని మత్స పుండరీకం అన్నారు.

ఈ కార్యక్రమంలో కుంబిడి గ్రామ జనసైనికులు వినోద్, నవనీత్, రమేష్, బి పి నాయుడు, కంటు రాంబాబు, అన్ను రామకృష్ణ, వావిలిపల్లి నాగభూషన్ తదితరులు పాల్గొన్నారు.

జనవాణి కార్యక్రమ ఏర్పాట్లలో జనసేన నాయకులు

శతఘ్ని న్యూస్: విజయవాడ మాకినేని బసవయ్య ఆడిటోరియం నందు ప్రజా సమస్యలు తెలుసుకుని పరిష్కారం చూపే దిశగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఏర్పాటు చేస్తున్న జనవాణి కార్యక్రమ ఏర్పాట్లు పరిశీలించిన జనసేన పిఏసి అధ్యక్షులు నాదెండ్ల మనోహర్ ని, విశ్రాంత ఐఎఎస్ దేవ వరప్రసాద్ ని మర్యాద పూర్వకంగా కలిసిన సందర్భంలో కార్యక్రమానికి సంబంధించిన విధి విధానాలు ప్రజలు అర్జీ పెట్టే విధానంపై ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శి డా.వడ్లపట్ల సాయి శరత్ కి సూచనలు చేశారు.

కర్ణాటక జనసేన సంఘం వార్షికోత్సవంలో పాల్గొన్న శివదత్ బోడపాటి

శతఘ్ని న్యూస్: కర్ణాటక రాష్ట్రం, యాద్గిర్ జిల్లాలో "కర్ణాటక జనసేన సంఘం" వ్యవస్థాపక అధ్యక్షుడు ఎమ్ ఎమ్ జాగిరిదార్ ఆధ్వర్యంలో జరిగిన మూడవ వార్షికోత్సవంలో పాయకరావుపేట నియోజకవర్గ నాయకులు మరియు జనసేన పార్టీ ఆంధ్ర రాష్ట్ర కార్యదర్శి శివదత్ బోడపాటి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ కార్యక్రమంలో పాల్గొని ఎంతో ప్రేమాభిమానం చూపించిన కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రా ప్రాంతాల పవన్ కళ్యాణ్ గారి అభిమానులందరికీ హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేశారు.

నా మిత్రుడు మైలారప్ప (ఎమ్ ఎమ్ జాగిరిధార్) పవన్ కళ్యాణ్ గారి మీద వున్న అభిమానంతో కర్ణాటక రాష్ట్రంలో జనసేన అభిమాన సంఘం ఏర్పాటు చేసి, పార్టీ ప్రతీ కార్యక్రమానికి రెండు తెలుగు రాష్ట్రాలలో పాల్గొంటూ.. ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ.. మూడు సంవత్సరాలు పూర్తిచేసుకుంటున్న సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శనివారం, 02 జూలై 2022

జనసైనికులు నిబద్ధత గల కార్యకర్తలుగా మారాలి

జనసేనానిని నాయకుడిగా పూర్తి స్థాయిలో నమ్మి వచ్చిన సైనికుడికి ఉండవలసింది మొట్ట మొదటగా "పార్టీ నిర్ణయమే శిరోదార్యంగా" పనిచేయాలి ఇది కార్యకర్త మొదటి లక్షణం. ఇది మనం ఎప్పుడు అయితే అతిక్రమిస్తామో అప్పుడు మన ఓట్లు చీలిపోయి ప్రత్యర్థులు బలబాడతారు.

ఎలా అంటే ? ఉదాహరణకి టిడిపి పార్టీ వ్యవస్థాపకుడు ఎంటిఆర్ ఆయన ఫోటో లేకుండా ఎన్నికలకు వెళ్లరు ఇప్పటికీ. అలాంటి నాయకుడిని వెన్నుపోటు పొడిచినా కూడా ఆ పార్టీ కార్యకర్తలు చంద్రబాబు నాయుడుని సమర్ధించుకుని ఆయన నాయకత్వాన్ని నిలపెట్టుకున్నారు.

ఇకపోతే వైసీపీ అవినీతి పునాదుల మీద కట్టిన రాజకీయ పార్టీ అయినా వైసీపీని కూడా ఆ పార్టీ కార్యకర్తలు గెలిపించుకున్నారు.

అలాంటిది ఒక నిస్వార్ధమైన నిజాయతీ కలిగి అనునిత్యం ప్రజల మేలు కోసం పరితపించే అవినీతి మచ్చ లేని కొణిదెల పవన్ కళ్యాణ్ ని గెలిపించుకోలేమా? ఖచ్చితంగా గెలిపించుకోగలం అది ఎప్పుడు అంటే మనం మన వ్యక్తిగత ఇగోలు, వ్యక్తిగత ఎజెండాలు ప్రక్కన పెట్టినపుడు మాత్రమే గెలుపు సాధ్యం, దానికి ఒక చిన్నఉదాహరణ ప్రత్యర్ధి పార్టీ నాయకులు నందిని చూపించి పంది అంటే ఆయా పార్టీల కార్యకర్తలు పందే అంటారు, అదే పందిని తర్వాత మళ్లీ నంది అన్నాకూడా ఎందుకు? ఏమిటి? అని మారు మాట్లాడకుండా వాళ్ళ నాయకుడి మాటను సమర్ధిస్తారు అది ఆ పార్టీ కార్యకర్తల నిబద్దత. అలాంటిది మనకోసం ఎన్నో త్యాగాలు చేసి తన విలాసవంతమైన వ్యక్తిగత జీవితాన్ని వదులుకుని నిలబడ్డ నాయకుడిని సమర్ధించలేమా? ఖచ్చితంగా గెలిపించుకునే సత్తా మనలో ఉంది. ఎప్పుడంటే మనం మన వ్యక్తిగత ఇగొాలని, వ్యక్తిగత ఎజెండాలని పూర్తిగా పక్కన పెట్టిసినప్పుడు మాత్రమే మనకి గెలుపు సాధ్యం.

ఒక్క క్షణం ఆలోచించండి.. వెన్నుపోటు పొడిచిన లేదా అవినీతి నాయకుల వాదనలు అబద్ధమైన, పచ్చిమోసమైన ఆయా నాయకులు చేసే వాదనలను సమర్ధించే నిబద్దత కల్గిన కార్యకర్తలు ఉండబట్టే ఆయా పార్టీలు రాజ్యాధికారం చేజిక్కించుకో గలుగుతున్నాయి. కానీ___. జనసేన పార్టీ గత ఎన్నికల్లో రాజ్యాధికారం సాధించలేకపోయింది ఎందుకు అంటే చేతిలో ఫోను, ఫోనులో మొబైల్ డేటా ఉన్న ప్రతి ఒక్కరూ పార్టీని ఎలా నడపాలో అధినేతకే సలహాలు ఇచ్చే స్థాయిలో ఉంటారు, అదేపనిగా సోషల్ మీడియా దూరి సలహాలు ఇస్తూఉంటారు, కాదంటారా? అందుకే మనం మొట్టమొదటగా నిబద్దత గల కార్యకర్తగా మారాలి. మారడానికి సిద్ధమా?

ప్రతి ఒక్కరూ నిబద్దత గల కార్యకర్తగా మారాలి.

మారడానికి సిద్దంగా ఉన్నారా? ఉన్నట్లయితే ఈ జనబలాన్ని ఓట్ల బలంగా మార్చి తద్వారా సీట్ల రూపంలోకి మార్చుడానికి ఉపయోగపడే ఒక ప్రణాళిక ఉడతాభక్తిగా సిద్దం చేయడం జరిగింది. అదేంటో ఎలాగో ఎంత కష్టమో ఏమీ చెయ్యాలో అనుకోవలసిన అవసరం కూడా లేదు. మనం చేయగలిగినది మన చేతుల్లో ఉన్నదైతే చేయగలరా..! అయితే మాతో కలిసి రండి___. మాతో చేతులు కలపండి.. అదేంటి అంటే, ప్రతి కార్యకర్త ఇంటగెలిచి రచ్చ గెలవాలి అని పెద్దలు అన్నట్లుగా,

ముందుగా ప్రతి ఒక్క కార్యకర్త తమ కుటుంబ సభ్యులలో ఒక్కటి అంటే ఒక్కటి కూడా ప్రత్యర్థి పార్టీలకి పడకుండా చూడాలి ఆలా చేస్తే రాజ్యాధికారం సులువే.. తక్కువలో తక్కువ ప్రతీ ఇంట్లో ఉన్న నాలుగు ఓట్లు వేయించగలమా లేదా? ఇది సులువు అయిన పని అవునా కాదా? సులువు అయిన పనే ఎలా అంటే మన జనసేన పార్టీకి సుమారు ఇరవై ఐదు లక్షల మంది సభ్యత్వాలు కలిగి ఉన్నారు కదా (మిస్డ్ కాల్ ద్వారా) 2500000X4 ఓట్లు అంటే ఒక కోటి ఓట్లు అవుతాయి మరి గడచిన ఎన్నికల్లో మన పార్టీ కి వచ్చిన ఓట్లు సుమారు ఇరవై లక్షలలోపు ఓట్లు దీనిని బట్టి మనకి అర్ధమయింది ఏమిటంటే 25 లక్షల సభ్యత్వాలు కలిగి ఉన్న మన పార్టీకి కనీసం సభ్యత్వం తీసుకున్న వారి ఓట్లు కూడా రాలేదు. పైన చెప్పినట్టు వ్యక్తిగత ఇగొాలు మరియు వ్యక్తిగత ఎజెండాలా పర్యవసానమే గత ఎన్నికల ఫలితాలే ఉదాహరణ, దీన్ని అధిగమించడం కోసం రాజ్యాధికారం సాధించడం కోసం ప్రతి గ్రామంలో బలమైనసమూహాన్ని కూడగట్టుకోవడమే ఈ పల్లె పల్లెలో జనసేన జెండా అనే కార్యక్రమము. జనసైనికులారా రండి తరలిరండి ప్రజల్లోకి వెళ్దాము. రాష్ట్ర వ్యాప్తంగా మొదలు పెడదాం లక్షమంది సైనికుల తలలు తెగిపడ్డాగాని ఒక్కనాయకుడిని కాపాడుకుందాం జనసేన రాజ్యాధికారం సాధించుకుందాం.

పవన్ కళ్యాణ్ నాయకత్వం వర్ధిల్లాలి___
జై జనసేన___ జై జై జనసేన.

మీ___
సూర్యా నంద్యాల
జనసేన పార్టీ,
రాజోలు నియోజకవర్గం.

పి.గన్నవరంలో క్రియాశీలక సభ్యత్వ కిట్ల పంపిణీ

శతఘ్ని న్యూస్: పి.గన్నవరం, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఇటు కార్యకర్తల భద్రత అటు పార్టీ అభివృద్ధి కోసం చేపట్టిన క్రియాశీలక సభ్యత్వం కిట్లను పంపిణీ కార్యక్రమం మామిడికుదురు మండలం పెదపట్నంలంక గ్రామంలో జరిగింది. మండల పార్టీ అధ్యక్షులు జాలెం శ్రీనివాసరాజా(జె.ఎస్.ఆర్) సభాధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా గత ఎన్నికల పార్లమెంటరీ అభ్యర్ధి డిఎంఆర్ శేఖర్ పాల్గొని సభ్యత్వ కిట్లను నమోదు చేసుకున్న వారికి అందించాడం జరిగింది. అనంతరం ఎస్సీ సామాజిక వర్గం నుండి జనసేన పార్టీ పట్ల ఆకర్షితులైన వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా డిఎంఆర్ శేఖర్ మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో వైసిపి పరిపాలన అరాచకంగా సాగుతుంది సమాజంలో కులాల మధ్య చిచ్చుపెట్టి స్వార్ధపూరిత పరిపాలన చేస్తోందని రాబోయే ఎన్నికల్లో వైసిపికి కచ్చితంగా బుద్ది చెప్పి ప్రజలందరూ జనసేనకు మద్దతుగా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు గిడుగు బంగారం స్థానిక ఎంపిటిసి కొమ్మలు జంగమయ్య, సర్పంచ్ అడబల తాతకాపు, మండల ఉపాధ్యక్షులు మామిడిశెట్టి శివరామప్రసాదుగారు, దొడ్డా జై రామ్, పోతు కాశీ, కంకిపాటి నరసింహారావు, మద్దింశెట్టి బుజ్జి, శ్రీమతి దుర్గాభవాని, గుబ్బల పండు, చెరుకూరి సత్తిబాబు, కాట్రేనిపాడు నాగేంద్ర తదితర స్థానికులు పాల్గొన్నారు.

కొమ్ముల రామారావుని సన్మానించిన జనసేన నాయకులు

శతఘ్ని న్యూస్: పి గన్నవరం నియోజకవర్గంలో జరిగిన సభ్యత్వ కార్యక్రమంలో నియోజవర్గంలోనే అత్యధిక సభ్యత్వాలు 660 చేయించిన మామిడికుదురు మండలం, పెదపట్నంలంక గ్రామానికి చెందిన కొమ్ముల రామారావుని సన్మానిఇంచిన జనసేన పార్టీ అమలాపురం పార్లమెంటు నియోజకవర్గం ఇంచార్జి డిఎంఆర్ శేఖర్ మరియు మామిడికుదురు మండల సర్పంచుల సమాఖ్య అధ్యక్షులు అడబాల తాతకాపు.

SRI TV
శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

శనివారం, 02 జూలై 2022



లుంబూరు సమస్యలపై ఎలక్ట్రికల్ డి.ఈ కి వినతిపత్రమిచ్చిన గర్భాన

శతఘ్ని న్యూస్: పాలకొండ నియోజకవర్గం లుంబూరు గ్రామం బీసీ కాలనీలో ఇళ్లపై విద్యుత్ ప్రవాహం అయ్యే విద్యుత్ లైన్లు ఉండడం వలన స్థానిక ప్రజలు భయభ్రాంతులకు గురై ఈ సమస్య పరిష్కారం కొరకు పాలకొండ నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు గర్భాన సత్తిబాబు దృష్టికి తీసుకురాగానే తక్షణమే స్పందించి ఆ గ్రామానికి వెళ్లి అక్కడ సమస్యలు తెలుసుకుని ఆ సమస్య పరిష్కారం కొరకు పాలకొండ ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ డి.ఈ.ఈ మోహన్ చంద్రశేఖర్ కి లుంబూరు సమస్యలపై వినతిపత్రం అందచేయడం జరిగింది. డి.ఈ.ఈ సానుకూలంగా స్పందిస్తూ సమస్యలు పరిష్కరిస్తామని తెలియచేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో పాలకొండ నియోజకవర్గ నాయకులు గర్భాన సత్తిబాబుతో పాటు పాలకొండ పట్టణ నాయకులు గొర్రెల మన్మధరావు, అనిల్, సాయి, సీతంపేట శ్రీకాంత్, యోగి, వీరఘట్టం మండల నాయుకులు జనసేన జానీ, వెంకటరమణ, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

బెల్లం కొనుగోలుకి ఆధార్ కార్డా?

శతఘ్ని న్యూస్: పెడన, నిత్యావసర వస్తువైనా బెల్లం కొనాలి అంటే ఆధార్ కార్డు చూపించవలసిన పరిస్థితి. ఇటు వినియోగదారుడు, అటు వ్యాపారస్తులు ఇబ్బందులు పడుతున్నారు. శుభకార్యాలకు, పండగలకు, దైవకార్యాలకు బెల్లం ఎక్కువగా వినియోగిస్తుంటారు. అంతేకాకుండా ఆక్వా రైతులు కూడా ఆక్సిజన్ లెవెల్స్ పెంచడం కోసం బెల్లాన్ని వాడుతుంటారు. బెల్లంపై ఆంక్షలు ఉండటం వల్ల ఆక్వా రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల కృత్తివెన్ను మండలం లక్ష్మీపురంలో వ్యాపారస్తుడు బెల్లం విక్రయ వివాదంలో ఆత్మహత్య చేసుకున్న విషయం విధేయతమే. కాపుసారా అరికట్టుటకు తీసుకుంటున్న చర్యలు హర్షించదగ్గవే. వినియోగదారులు, వ్యాపారస్తుల విజ్ఞప్తిలను దృష్టిలో పెట్టుకొని బెల్లంపై ఆంక్షలు ఎత్తివేయాలని జనసేన పార్టీ డిమాండ్ చేస్తుందని పెడన నియోజకవర్గ జనసేన నాయకులు ఎస్ వి బాబు అన్నారు.

రెడ్డి అప్పల నాయుడు సమక్షంలో జనసేనలో చేరికలు

శతఘ్ని న్యూస్: ఏలూరు, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ గారి ఆశయాలు సిద్ధాంతాలు నచ్చి ఏలూరు నియోజకవర్గంలో రెడ్డి అప్పల నాయుడు చేస్తున్న సేవా కార్యక్రమాలకు ఆకర్షితులై శుక్రవారం శ్రీ గణపతి వస్త్ర సంక్షేమ సంఘం వారు సుమారు 50 మంది పశ్చిమగోదావరి జిల్లా అధికార ప్రతినిధి, జనసేన పార్టీ ఏలూరు నియోజకవర్గ ఇంచార్జి రెడ్డి అప్పల నాయుడు ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మరియు జనసైనికులు పాల్గొనడం జరిగింది.

జనసేనకు జనసైనికులే కొండంత అండ

ప్రజా సేవకులను నాయకులుగా తీర్చిదిద్దుతున్న జనసేన
వైసీపీ దుష్పరిపాలనపై క్షేత్రస్థాయిలో ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత
రానున్న ఎన్నికల్లో అధికార మార్పు తథ్యం
జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు నాగబాబు

శతఘ్ని న్యూస్: గుంటూరు, జనసేన పార్టీ సిద్ధాంతాలను, పవన్ కళ్యాణ్ భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లటంలోనూ, ప్రజా సమస్యల పరిష్కారానికై జరిగే ఉద్యమాల్లోనూ జనసైనికుల కృషి వెలకట్టలేనిదని, జనసేన పార్టీకి జనసైనికులే కొండంత అండ అని పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు కొణిదెల నాగబాబు అన్నారు. శుక్రవారం రాష్ట్ర కార్యాలయంలో జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ళ హరి ఆధ్వర్యంలో పలువురు పార్టీ నాయకులు నాగబాబుతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జిల్లాతో పాటూ నగరంలో జరుగుతున్న పార్టీ కార్యక్రమాలను, అంతర్గత విషయాలనూ ఆళ్ళహరి నాగబాబు దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా ఆళ్ళహరి మాట్లాడుతూ పార్టీ పట్ల ప్రజల్లో రోజురోజుకీ ఆదరణ పెరుగుతుందని, పవన్ కళ్యాణ్ వ్యక్తిత్వం పట్ల, అవలంభిస్తున్న రాజకీయ విధానాల పట్ల పార్టీకి క్షేత్రస్థాయిలో మద్దతు లభిస్తుందని ఆళ్ళహరి అన్నారు. ప్రజలకు ఏ సమస్య ఎదురైనా జనసేన వైపు చూస్తున్నారని, ఎలాంటి సమస్య అయినా జనసేనతోనే పరిష్కారం లభిస్తుందన్న భావనతో ప్రజలున్నారని ఆళ్ళహరి నాగబాబు దృష్టికి తీసుకువెళ్లారు.

ఈ సందర్భంగా నాగబాబు మాట్లాడుతూ... ప్రజా సేవకులను, సమాజం పట్ల బాధ్యత కలవారు నాయకులుగా ఎదిగేందుకు జనసేన ఒక మంచి ఫ్లాట్ ఫామ్ అన్నారు. అధికార మదంతో వైసీపీ అవలంభిస్తున్న దుష్పరిపాలనపై క్షేత్రస్థాయిలో ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత నెలకొందని, అదే సమయంలో ప్రజలు జనసేన వైపు చూస్తున్నారన్నారు. ప్రజల్లో వస్తున్న వ్యతిరేకత నుంచి దృష్టిని మరల్చేందుకు కులమతాల గొడవలు సృష్టిస్తున్నారన్నారు. వైసీపీ పాల్పడే రాక్షస రాజకీయ క్రీడల పట్ల ప్రజల్ని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాల్సిన అవసరం ప్రతీ జనసైనికుడిపై ఉందన్నారు. ప్రజల్లో చైతన్యం మొదలైందని రానున్న ఎన్నికల్లో అధికార మార్పిడి తథ్యమని నాగబాబు అన్నారు. నాగబాబుని కలిసిన వారిలో తాడివాక వెంకట రమణ, చెన్నా పోతురాజు, కంకణాల శంకర్, కోనేటి ప్రసాద్, వడ్డె సుబ్బారావు ఉన్నారు.

తాళ్లూరి డేవిడ్ ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలభిషేకం

శతఘ్ని న్యూస్: మధిర ఆఆర్.వి కాంప్లెక్స్ సర్కిల్ నందు నియోజవర్గ జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కౌలు రైతులను ఆదుకున్న జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలభిషేకం చేసిన జనసేన పార్టీ మధిర నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు అభిమానుల ఆధ్వర్యంలో పాలభిషేకం చేయడం జరిగింది, ఈ సందర్భంగా మధిర నియోజవర్గ నాయకులు తాళ్లూరు డేవిడ్ మీడియాతో మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో ఏ రాజకీయ పార్టీ చేయని విధంగా ఏ రాజకీయ నాయకుడు చెయ్యని విధంగా తన కష్టార్జితంతో ఆదుకున్న మహానుభావుడు పవన్ కళ్యాణ్, అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి కౌలు రైతులని తక్షణమే ఆదుకోవాలని జనసేన పార్టీ డిమాండ్, ప్రజల సమస్యల పైన పోరాడుతూ ప్రజల పక్షాన ఉంటూ ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటామని ఈ సందర్భంగా తెలియజేశారు. రాబోయే రోజుల్లో మధిర నియోజకవర్గంలో జనసేన పార్టీ జెండాని మధిర నియోజకవర్గంలో ఉన్న అన్ని గ్రామాలలో జనసేన పార్టీ జెండాని ఎగర వేస్తామనీ నియోజవర్గంలో పార్టీని బలోపేతానికి కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మధిర జనసేన పార్టీ నాయకులు శివరామకృష్ణ, శ్యామ్, పగడాల పవన్, రిషి, బోనకల్ మండల నాయకులు, ఎస్.కె జానీపాషా, అద్దంకి సంతోష్ కుమార్, అరవపల్లి నరేష్, షేక్ బాజీ, శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, జనసేన పార్టీ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
శనివారం, 02 జూలై 2022



జనసేన ఆధ్వర్యంలో గేదల చిన్నారావు జన్మదిన వేడుకలు

శతఘ్ని న్యూస్: కాకినాడ రూరల్ విద్యుత్ నగర్లో సీనియర్ జనసైనికులు గేదల చిన్నారావు జన్మదిన వేడుకల్లో ముఖ్య అతిధులుగా పాల్గొన్న జనసేన పార్టీ పిఏసి సభ్యులు పంతం నానాజీ. ఈ సందర్భంగా చిన్నారావు చేత బర్త్ డే కేక్ కట్ చేయించి అతనికి శుభాకాంక్షలు తెలియచేస్తు కేక్ తినిపించారు. ఈ కార్యక్రమంలో తాటికాయల వీరబాబు, మల్లిపూడి ఈశ్వర్, సునీల్, గణేష్, వాసు, ముసలయ్య తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియచేసారు.

జాయింట్ కలెక్టర్ దృష్టికి మున్సిపల్ కుళాయిల బురద నీరు

ఏటా ఇదే దుస్థితి అంటూ బాటిల్స్ లో నీరు చూపించిన వైనం

ఏటా టైఫాయిడ్, పచ్చకామెర్లు తో ప్రజల చావులంటూ ఆవేదన.

ఈ సమస్య వెంటనే పరిష్కరించాలి అని కోరిన జనసేన పార్టీ నాయకులు.

పార్వతీపురం మున్సిపల్ కులాయిల్లో గత రెండు రోజులుగా వస్తున్న బురద నీటిని జనసేన పార్టీ శతఘ్ని న్యూస్: నాయకులు జిల్లా జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. శుక్రవారం జిల్లా జాయింట్ కలెక్టర్ ఓ. ఆనంద్ కు జనసేన పార్టీ జిల్లా నాయకులు చందక అనిల్ కుమార్, వంగల దాలి నాయుడు, బంటు శిరీస్, రాజాన రాంబాబు, రాజాన పవన్ కుమార్, వంగలపూడి నాని, గంగిరెడ్ల జగదీష్ తదితరులు కులాయుల్లో వచ్చిన బురదనీటిని బాటిల్స్ లో తీసుకువెళ్లి చూపించారు. ఈ సందర్భంగా వారు జాయింట్ కలెక్టర్ తో మాట్లాడుతూ గత కొన్ని ఏళ్లుగా ఇదే దుస్థితి నెలకొందన్నారు. ఏటా వర్షాకాలం ఆరంభం నుండి అంతం వరకు ప్రతిసారి మున్సిపల్ కుళాయిల్లో బురద నీరే సరఫరా చేస్తున్నారన్నారు. నిధులు పుష్కలంగా వెచ్చిస్తూ కనీసం స్వచ్ఛమైన తాగునీరు ప్రజలకు ఇచ్చే పరిస్థితి లేదన్నారు. ఇక క్లోరినేషన్ పరిస్థితి దేవుడికే ఎరుక అన్నారు. ఇదేమంటే అధికారులు కుంటిసాకులు చెప్పే పరిస్థితి అన్నారు. దీనివలన వర్షాకాలంలో పార్వతీపురం పట్టణ ప్రజలు గొంతు నొప్పులు, జలుబులు, దగ్గులు, టైఫాయిడ్, పచ్చకామెర్లుతో బాధపడుతుంటారన్నారు. ప్రతిఏటా కొంతమంది ఆయా రోగాలతో మృతి చెందిన సందర్భాలు కూడా ఉన్నాయన్నారు. తక్షణమే దీనిపై చర్యలు తీసుకోవాలని కోరారు. కుళాయిలు వచ్చే నీరు తప్ప మరో అవకాశం లేనటువంటి పేదలు, మురికివాడలో నివసిస్తున్న ప్రజలు ఈ నీరు తాగి రోగాల బారిన పడి మృత్యువాత పడుతున్నారన్నారు. అలాగే పార్వతీపురం మున్సిపాలిటీ తో పాటు మండలంలో జరుగుతున్న భూకబ్జాలపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ ఓ ఆనంద్ మాట్లాడుతూ కబ్జాలకు సంబంధించి ఇప్పటికే సబ్ కలెక్టర్ ను ఆదేశించడం జరిగిందని, అలాగే మున్సిపల్ కులాయిల్లో వస్తున్న తగునీటికి వరద నీటికి సంబంధించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని హామీ ఇచ్చారు. అలాగే మున్సిపల్ పరిధిలో ఎవరికైనా ప్రభుత్వ భూముల్లో పట్టాలు ఇచ్చినట్టుగా అయితే వాటిని తమ దృష్టికి తీసుకురావాలని వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు జనసైనికులు పాల్గొన్నారు.

దుల్హాన్ పథకం నిలిపివేసినందుకు కాకినాడ సిటి జనసేన నిరసన

శతఘ్ని న్యూస్: కాకినాడ సిటిలో జనసేన పార్టీ పి.ఏ.సి సభ్యులు, కాకినాడ సిటి ఇంచార్జ్ ముత్తా శశిధర్ ఆధ్వర్యంలో దుల్హన్ పథకంలో ముస్లిం మహిళలకు ఇస్తానన్న మొత్తాన్ని నిలిపివేయడాన్ని నిరసిస్తూ ఆందోళన కార్యక్రమం స్థానిక జగన్నాథపురంలోని జె.రామారావుపేట మశీదు వద్ద శుక్రవారం సాయంత్రం 5 గంటలకు జరిగినది. ఈ సందర్భంగా ముత్తా శశిధర్ మాట్లాడుతూ ఎన్నికలవేళ పేద ముస్లిం యువతుల వివాహానికి దుల్హాన్ పథకాన్ని మరింత పెద్ద ఎత్తున ఎక్కువమొత్తాన్ని ఇస్తానని చెప్పి, ఇప్పుడు ఇవ్వకుండా మోసంచేస్తున్న వై.ఎస్. ఆర్ పార్టీని ముత్తా శశిధర్ తప్పుపట్టారు. ఇటువంటి చర్యలవల్ల ముస్లిం వర్గం తీవ్రంగా నష్టపోతుందని, ఆశలు కలిపించి ఇలా దగా చేయడం దారుణమన్నారు. తక్షణమే ఈపథకాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో దుర్గాప్రసాదు, సయ్యద్ మొయిాన్, సమీర్, కశ్మీరు ఖాన్, మహమ్మద్ షమ్మీర్, ఎం.డి. సుబానీ, రఫీజ్, కాజా మరియు పెద్ద ఎత్తున ముస్లిం మహిళలు వారితో పాల్గొనగా వారికి మద్దతుగా ఈ కార్యక్రమంలో సహచర పి.ఏ.సి సభ్యులు పంతం నానాజి పాల్గొనగా, నగర అధ్యక్షులు సంగిశెట్టి అశోక్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వాసిరెడ్డి శివ, జిల్లా కార్యదర్శి బడే కృష్ణ, జనసైనికులు, వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

చట్ట ప్రకారంగా చర్య తీసుకోకపోతే జనసేన తరపున ధర్నా

శతఘ్ని న్యూస్: ఎచ్చెర్ల, నియోజకవర్గం జి.సిగడాం మండలానికి చెందిన నిద్దాం పంచాయతీ అద్దోనంపేట రోడ్డు విషయంపై నిద్దాం జనసేన సర్పంచ్ మీసాల రవి పోరాటం చేసినందుకు అక్కడ వైసీపీ దుండగులు వారిపై దాడి చేసిన విషయం తెలుసుకొని వెంటనే స్పందించి పోలీస్ స్టేషన్ కి గురువారం వెళ్లి పోలీస్ మండల అధికారైన ఎస్ఐ ని ప్రశ్నించి వెంటనే దీనిపైన చర్య తీసుకోమని అలాగే ఆ జె.సి.బి ని సీజ్ చేయమని గట్టిగా నిలదీయడం జరిగింది. అదే విషయంపై శుక్రవారం ఆముదాలవలస నియోజకవర్గ ఇన్చార్జ్ పేడాడ రామ్మోహన్ మరియు ఎచ్చెర్ల నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు అర్జున్ భూపతి జి.సిగడాం మండల పోలీస్ స్టేషన్ కి వెళ్లి దీనిపై న్యాయం జరిగేంత వరకు చట్ట ప్రకారంగా మీరు చర్య తీసుకోవాలని లేకుంటే జనసేన పార్టీ తరపున మేము ఇదే పోలీస్ స్టేషన్ ముందు ధర్నాకు దిగుతాం అని గట్టిగా చెప్పి దీనికి న్యాయం జరిగేంత వరకు చట్టపరమైన బాధ్యత నిర్వహించాలని గట్టిగా చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇతరుల ఆమదాలవలస నియోజకవర్గ ఇంచార్జ్ పేడాడ రామ్మోహన్, ఎచ్చెర్ల నియోజకవర్గం నాయకులు అర్జున్ భూపతి అద్దోనం పేటమీసాల రామకృష్ణ, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.



శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శనివారం, 02 జూలై 2022



అంగన్వాడి కేంద్రంలో ఆహార పదార్థాలు పరీక్షించిన వైస్ ఎంపీపీ

శతఘ్ని న్యూస్: ఆచంట మండలం కందరవల్లి గ్రామంలో అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి చిన్న పిల్లలకు మరియు గర్భిణీ స్త్రీలకు వండి పెట్టే ఆహార పదార్థాలు పరీక్షించిన జనసేన పార్టీ ఆచంట మండల ప్రజా పరిషత్ వైస్ ఎంపీపీ ఎర్ర గొప్పల నాగరాజు.

అక్రమ మైనింగ్ పై చర్యలు తీసుకోవాలి: సయ్య జిలాని

శతఘ్ని న్యూస్: నరసరావుపేట మండలం, ములకలూరు గ్రామంలో అక్రమ మైనింగ్ పై జనసేన పార్టీ ఇంచార్జ్ సయ్య జిలాని నాయకత్వంలో.. నాయకులు అక్రమ మైనింగ్ కు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్వో కి ఫిర్యాదు చేయడం జరిగింది.

మీసాల రమణయ్యను పరామర్శించిన జనసేన నాయకులు

శతఘ్ని న్యూస్: ఎచ్చెర్ల, జి.సిగడాం మండలం నిద్దాం పంచాయతీ అద్దోనంపేట రోడ్డు విషయంలో అన్యాయంగా చేసిన పనికి గాను నిద్దాం జనసేన పార్టీ సర్పంచ్ అభ్యర్థి మీసాల రవి మరియు జనసైనికులు వెళ్లి ప్రశ్నించగా వైసిపి దుండగులు వారిపై దాడి చేసిన దాడిలో మీసాల రవి మరియు మీసాల రమణయ్య తీవ్రంగా గాయపడ్డారు. అయితే మీసాల రమణయ్య శుక్రవారం ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారని తెలుసుకుని ఆమదాలవలస నియోజకవర్గం ఇన్చార్జి పేడా రామ్మోహన్ అలాగే ఎచ్చెర్ల నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు అర్జున్ భూపతి వారి ఇంటికి వెళ్లి పరామర్శించి ధైర్యం చెప్పడం జరిగింది.

కొత్తపేటలో జనసేనలో చేరికలు

శతఘ్ని న్యూస్: కొత్తపేట నియోజకవర్గం కొత్తపేట మండలం మోడేకుర్రు గ్రామం నుండి కొంత మంది యువత గ్రామ పార్టీ ప్రెసిడెంట్ కోటిపల్లి పండు, చింతపల్లి సత్తిపండు, కేతా ధనరాజు, చెరుకూరి శ్రీను అధ్వర్యంలో శుక్రవారం జనసేన పార్టీలో చేరడం జరిగింది. వారికి కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు స్రీనివాస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మరియు జనసైనికులు పాల్గొనడం జరిగింది.

క్రియాశీలక సభ్యత్వ కిట్లు పంపిణీ చేసిన పంతం నానాజి

శతఘ్ని న్యూస్: కాకినాడ రూరల్ నియోజకవర్గం 47,48,49 డివిజన్లకు సంబంధించిన క్రియశీలక సభ్యత్వం కిట్ల పంపిణీ...క్రియశీలక సభ్యత్వ వాలంటీర్ మల్లిపూడి ఈశ్వర్ ఆధ్వర్యంలో విద్యుత్ నగర్లో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొని సభ్యులకు కిట్లను అందించి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మనోగతాన్ని సభ్యులచే చదివించిన జనసేన పార్టీ పిఏసి సభ్యులు, కాకినాడ రూరల్ ఇంచార్జ్ పంతం నానాజీ. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, స్థానిక జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.

ప్రభుత్వాధికారులను నిలదీసిన జనసేన నాయకులు

శతఘ్ని న్యూస్: ఎచ్చెర్ల, జి.సిగడాం మండలం నిద్దాం పంచాయతీ అద్దోనం పేట రోడ్డు విషయంలో వేసిన గ్రావెల్ గవర్నమెంట్ స్థలం నుంచి తీయడం జరిగిందని, దీనికి మండల రెవెన్యూ అధికారులు పర్మిషన్ ఇచ్చారా? వీళ్ళకి తీయడానికి గల అధికారాలు ఏమి ఉన్నాయని? ఆమదాలవలస నియోజకవర్గం ఇన్చార్జ్ అభ్యర్థి పేడాడ రామ్మోహన్ అలాగే ఎచ్చెర్ల నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు అర్జున్ భూపతి మండల జనసైనికులు తదితరులు ఎమ్మార్వో ఆఫీస్ నందు ఎమ్మార్వో ని, ఆర్ ఐ ని అందరిని కూడా నిలదీయడం జరిగింది.

బోడసింగిపేటలో పల్లె పల్లెకు జనసేన కార్యక్రమం

శతఘ్ని న్యూస్: పల్లె పల్లెకు జనసేన కార్యక్రమంలో భాగంగా గజపతినగరం నియోజకవర్గ నాయకులు మర్రపు సురేష్ శుక్రవారం బోడసింగిపేటలో ఇంటింటికి కరపత్రాలు పంచి.. రేపు పవన్ కళ్యాణ్ గారు అధికారం చేపట్టాక ఆయన ప్రజా సంక్షేమ పాలన ఏవిధంగా ఉంటుందో ప్రజలకు వివరించడం జరిగింది. అలాగే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేస్తున్నటువంటి వ్యతిరేక పాలన గురించి ప్రజలకి వివరించి.. ప్రజల సమస్యలు నేరుగా తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా నాయకులు మిడతాన రవికుమార్ రామచంద్ర, రమేష్, రవి, దనింజయ్, ఆనంద్, రాజు, పండు, శ్రీను, హరీష్ పాల్గొన్నారు.

సామాన్యులపై అధికార వైసీపీ ప్రభుత్వం పగబట్టింది: దారం అనిత

శతఘ్ని న్యూస్: చిత్తూరు జిల్లా జనసేన ప్రధాన కార్యాదర్శి దారం అనిత మాట్లాడుతూ.. అన్ని వర్గాల వారిని ఈ ప్రభుత్వం పీల్చి పిప్పిచేస్తుంది. పేద వారికి సామాన్యులకు ప్రయాణ అవసరాలు తీర్చే ఆర్టీసీ బస్ ఛార్జీలను మూడు నెలల్లో రెండు సార్లు పెంచి పేద వారి ప్రయాణాన్ని ప్రభుత్వం మరింత భారం చేస్తుంది. డీజిల్ సేస్ పేరుతో పల్లె వెలుగు నుండి ఏసీ సర్వీసు లన్నిటి మీద ఈ ప్రభుత్వం రేట్లు పెంచేసింది. బల్క్ లో రిటైల్ లో డీజిల్ కొంటున్నాం అని ఆర్టీసీ ఎండీ చెప్తున్నారు. బయట పెట్రోల్ బంక్ లలో రూ.99.45 పై ఉండగా ఆర్టీసీ మాత్రం రూ.131 పెట్టి డీజిల్ కొంటున్నాం, అందువల్లే టికెట్ ఛార్జీలు పెంచుతున్నాం అని ప్రజలను మభ్యపెడుతున్నారు. పథకాలు, సంక్షేమం మాటున ఈ ప్రభుత్వం సామాన్య ప్రజల నుండి పన్నులు, సేస్ ల రూపంలో దోచేస్తున్నారు. పెంచిన ఆర్టీసీ చార్జీలు సత్వరమే తగ్గించాలని జనసేన పార్టీ తరపున చిత్తూరు జిల్లా జనసేన ప్రధాన కార్యాదర్శి దారం అనిత డిమాండ్ చేశారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శనివారం, 02 జూలై 2022

ఘనంగా నేరేళ్ళ సురేష్ జన్మదిన వేడుకలు

శతఘ్ని న్యూస్: గుంటూరు: జనసేన పార్టి నగర రధసారధి నేరేళ్ళ సురేష్ పుట్టినరోజు సంధర్భముగా శుక్రవారం ఆయన కార్యాలయంలో గుంటూరు జిల్లా జనసేన పార్టి ప్రధాన కార్యదర్శి ఉప్పు వెంకట రత్తయ్య మరియు గుంటూరు నగర ఉపాధ్యక్షులు చింతా రేణుకారాజు కలసి ఘనంగా సత్కరించి.. పుట్టినరోజు శుబాకాంక్షలు తేలియజేసినారు. ఈ సంధర్భముగా వారు మాట్లాడుతూ రానున్న ఏన్నికల కోరకు జనసేన పార్టి అభివృద్ధి నిమిత్తం నిరంతరం కృషి చేసి మీసారధ్యంలో గుంటూరు తూర్పు, పశ్చిమ నియోజికవర్గాలలో సుశిక్షుతులైన జనసైనికులను తయారుచేసి గుంటూరు రెండు నియోజికవర్గాలలో విజయం సాధించి మన పార్టి అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారికి బహుమతిగా ఇవ్వాలని వారు అన్నారు.

రాజోలు జనసేన ఆధ్వర్యంలో మంచినీళ్ళ ట్యాంకర్

శతఘ్ని న్యూస్: రాజోలు, జనసేన పార్టీ చిరుపవన్ సేవాసమితి ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన వాటర్ ట్యాంకర్ ద్వారా శుక్రవారం మలికిపురం గ్రామం కాలేజ్ వెనుక ఆదర్శనగర్లో నీరు అందక ఇబ్బందిపడుతున్న వారికి గుడిమెళ్ళంకకు చెందిన అరవ శ్రీనివాస్ ట్రాక్టర్ డిజల్ ఖర్చులకు ఆర్ధిక సాయమందించగా మలికిపురం జనసైనికుల ద్వారా త్రాగునీరు అందించడం జరిగింది.

జనవాణి జనసేన బరోసా కార్యాక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోండి: షేక్ సుభాని

శతఘ్ని న్యూస్: ఉదయగిరి, సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు, ప్రభుత్వం పట్టించుకోకపోతే జనసేన పార్టీ నిర్వహించే జనవాణి జనసేన బరోసా కార్యాక్రమంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకురావాలని తద్వారా మీ సమస్యలపై జనసేన పార్టీ పోరాడుతుందని జనసేన పార్టీ వింజమూరు మండలం ఉపాధ్యక్షులు షేక్ సుభాని ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సుభాని భాయ్ మాట్లాడుతూ జులై 3వ తేదిన విజయవాడలోని మాకినని బసవ పున్నయ్య ఆడిటోరియంలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు జనవాణి జనసేన భరోసా కార్యాక్రమాన్ని జనసేన పార్టీ నిర్వహిస్తుందని ఈ కార్యక్రమంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పాల్గొంటారని మండలం నుంచి జిల్లా స్ధాయి దాకా సామాన్యులు ఎదుర్కుంటున్న సమస్యలను తెలుపుకోవచ్చు అని కోరారు. ఇప్పకటికే కౌలు రైతు బోరసా యాత్రతో రైతు పాలిటీ దేవుడుగా మారిన మా నాయకులు ఈ జనవాణి జనసేన బోరసాతో పార్టీ ఇంకా ప్రజల్లోకి వెళ్ళుతుంది రాష్ట్రంలో ప్రజలు సమస్యలని ప్రభుత్వం పట్టించుకోకపోవడంతోనే ఈ కార్యక్రమం శ్రీకారం చుట్టారు. అలానే అమ్మఒడితో చాలా మందికి అన్యాయం జరిగింది. త్వరలో వింజమూరు మండలంలో ఉన్నా నాయకులు, కార్యకర్తలు సహకారంతో మా నాయకులు పవన్ కళ్యాణ్ ఆశీస్సులుతో జిల్లా అధ్యక్షులు మనుక్రాంత్ రెడ్డి ఆదేశానుసారం ప్రజలు సమస్యలు తెలుసుకోవడం కోసం “ఇంటింటికి జనసేన, జనంలోకి జనసేన” అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టబోతున్నామని ఈ కార్యక్రమంలో ప్రతి ఇంటికి వెళ్ళి ప్రజల కష్టాలు తెలుసుకుంటామని అన్నారు.

మురళీకృష్ణకు నివాళులర్పించిన హైదరాబాద్ జనసేన

శతఘ్ని న్యూస్: హైదరాబాద్, రాజేంద్రనగర్ నియోజకవర్గం, పట్టుమని 30 సంవత్సరాలు కూడా నిండ కుండానే గ్రేటర్ హైదరాబాద్ రాజేంద్రనగర్ నియోజకవర్గ జనసేన పార్టీ క్రియాశీలక సభ్యుడు మురళీకృష్ణ కారు యాక్సిడెంట్ లో బలమైన గాయాల కారణంగా ఉస్మానియా హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మృత్యువుతో పోరాడి తుదిశ్వాస విడిచారు. శుక్రవారం మధ్యాహ్నం ఆయన అంత్యక్రియలకు గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు రాదారాం రాజలింగం వెళ్ళి పుష్పగుచ్ఛంతో ఘననివాళులు అర్పించారు. ఈ అంత్యక్రియల కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి దామోదర్ రెడ్డి, రాష్ట్ర యూత్ వింగ్ ఉపాధ్యక్షులు సురేష్ రెడ్డి, వీరమహిళా విభాగం సభ్యురాలు శ్రీమతి వెంకటలక్ష్మి, కార్తిక్, రాజు, రాజేంద్రనగర్ నియోజకవర్గ జనసైనికులు గోపాలకృష్ణ, సురేష్ గుండాల, సారంగా వెంకటేష్, థామస్ బనాల, జానీ, సత్యనారాయణ పాల్గొన్నారు. చిన్న వయసులోనే అతనికి అంత్యక్రియలు జరగటం చూసి అందరూ కంటతడి పెట్టారు.

జనం సమస్యలు వినడానికి జనసేనాని వస్తున్నారు: సందు పవన్

సామాన్యుడి పక్షాన గళం విప్పడానికే జనసేన-జనవాణి

సమస్యలు నేరుగా జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కి చెప్పుకునే అవకాశం

సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు

గుడివాడ నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోండి

సమస్యలు జనసేన అధ్యక్షుల వారి దృష్టికి చెప్పండి

శతఘ్ని న్యూస్: గుడివాడ, రాష్ట్ర ప్రజల సమస్యలు తెలుసుకుని.. వారి పక్షాన ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు సామాన్యుడి పక్షాన గళం విప్పేందుకు జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు చేపట్టిన జనవాణి కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రజానీకం, ముఖ్యంగా గుడివాడ నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జనసేన పార్టీ తరపున కోరుతున్నాం. ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విజయవాడ బందరు రోడ్డులోని మాకినేని బసవపున్నయ్య భవనంలో పవన్ కళ్యాణ్ ప్రత్యక్షంగా ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలపై అర్జీలు స్వీకరిస్తారు. పార్టీ ప్రతినిధులు సమస్యను స్వీకరించిన రసీదు ఇచ్చి అదే రోజు సాయంత్రానికల్లా సంబంధిత అధికారులకు సమన్య చేరవేస్తారు. మరుసటి రోజు సమస్య పరిష్కారం అయ్యేలా పార్టీ కార్యాలయం నుంచి ఫాలో అప్ చేస్తారు. రాజకీయాలకు అతీతంగా సామాన్యుడికి అండగా నిలబడేందుకే జనసేన పార్టీ అధ్యక్షుల వారు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. సామాన్యుడికి అండగా నిలిచేందుకే జనసేన పార్టీ ఆవిర్భవించింది. ఎన్నికల్లో గెలుపు ఓటములతో సంబంధం లేకుండా ప్రజా సమస్యలపై పోరాటం చేసే నిఖార్సయిన నాయకుడు పవన్ కళ్యాణ్, అందుకే జనసేన పార్టీ స్థాపించిన నాటి నుంచి ఎన్నో సమస్యలు ఆయన చెంతకు వచ్చాయి. నాడు టీడీపీ ప్రభుత్వంలో ఉండీ ప్రభుత్వం తప్పు చేస్తున్నప్పుడు ఎత్తి చూపి ప్రజల పక్షాన నిలిచారు. నేడు ఇసుక సమస్య దగ్గర నుంచి అధ్వాన్నంగా మారిన రహదారుల వరకు, నేడు ఆత్మహత్య చేసుకుంటున్న కౌలు రైతుల వరకు అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉన్నారు. ఇప్పుడు ప్రతి ఒక్కరి సమస్య పరిష్కారమే ధ్యేయంగా జనవాణి – జనసేన భరోసా కార్యక్రమాన్ని ప్రారంభించారు. వాస్తవానికి గతంలో ముఖ్యమంత్రులు వారంలో ఒక రోజు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు ఆలకించే వారు. మన ముఖ్యమంత్రి జగన్ రెడ్డికి గాని, వారి అమాత్యులకు గాని, శాసనసభ్యులకు గాని అంత తీరిక లేదు. గడప గడపకు కార్యక్రమాన్ని ప్రజలు సమస్యలు చెప్పుకునే వీలు లేకుండా పోలీసులను పెట్టుకుని చేస్తున్నారు. ఇప్పుడిప్పుడే తాడేపల్లి ప్యాలెస్ నుంచి బహిరంగ సభల కోసం బయటకు వస్తున్న ముఖ్యమంత్రి వేల మంది పోలీసుల భద్రతా వలయంలో ఆ కార్యక్రమాలు నిర్వహించుకుంటున్నారు. లక్షల కోట్ల రూపాయిలు అప్పులు తెచ్చి ప్రజల ధనాన్ని వారికి పంచి పెడుతూ... ప్రభుత్వ కార్యక్రమాలను రాజకీయ వేదికగా మార్చి పవన్ కళ్యాణ్ మీద విషం కక్కుతున్నారు. అంతకన్నా ధౌర్భాగ్యం ఏముంటుంది?

అందుకే రాజకీయాలకు అతీతంగా.. ప్రతి ఒక్కరి సమస్య పరిష్కారమే లక్ష్యంగా పవన్ కళ్యాణ్ జనవాణి – జనసేన భరోసా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. గుడివాడ నియోజకవర్గం ప్రజలంతా ఆ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని సమస్యలు పవన్ కళ్యాణ్ చెంతకు తీసుకువెళ్లి పరిష్కరించుకోవాలని కోరుతున్నామని గుడివాడ జనసేన నాయకులు సందు పవన్, అన్నారు.